# స్వయంవరం

అల్లాడ స్నేహలత


కథ

‘‘హలో మిస్ లలితా! బాగున్నారా?’’

ఆగి తలెత్తి చూసింది లలిత. ఎదురుగా ఆరు అడుగుల అందగాడు.

అదే మనోహరమైన మందహాసం. అవే కాంతులుచిమ్మే కళ్ళు. యస్. అతనే! నో డౌట్!

రెండు సంవత్సరాల క్రితం పెళ్ళిచూపుల్లో ఆ మనోహరమైన నవ్వుతోనూ, ఆ కాంతులు వెదజల్లే కళ్ళతోనూ తన అంగీకారం సూచించి, తనలో ఆశలు రేపి, ఆఖరుకి తమకన్నా ఎక్కువ కట్నం ఇస్తున్నవారున్నారని, తనని నిరాకరించిన మనోహర్ ఇతనే కదూ!



లలిత చివ్వున మొహం తిప్పేసుకుని అడుగు ముందుకు వేసింది.

‘‘ఒక్కమాట! ఆగండి’’

‘‘మీతో నాకు మాటలేమిటి?’’ ఆగకుండానే అంది.

‘‘ప్లీజ్ నా మాట వినండి’’ ఆమె వెనక అతను.

‘‘...’’

‘‘అంత కోపం ఎందుకండీ..నిజానికి కోపం తెచ్చుకోవలసింది నేను’’

‘‘వాట్! మీరా కోపం తెచ్చుకోవలసింది!’’ కోపంగా అడిగింది.

‘‘అవును. ఆనాడు పెళ్ళిచూపుల్లో మీ మెరిసే కళ్ళతోనే పెళ్ళికి సమ్మతిని తెలియచేసి, నాలో ఆశలు చిగురింపజేసి, చివరికి నేను నచ్చలేదని నన్ను నిరాకరించింది మీరు. అందుకు అయినా నాకేం కోపం లేదులెండి.’’

‘‘ఏమిటి మీరనేది, మీరు కాదా మాకన్న ఎక్కువ కట్నం యిచ్చే వారున్నారని నన్ను వద్దన్నది!’’

‘‘అయితే నేను విన్నది నిజమేనన్నమాట!’’

‘‘ఏమిటి మీరు విన్నది?’’

‘‘చెప్తా! ఇక్కడ కాదు. రోడ్ మీద రుసరుసలాడుకుంటూ మాట్లాడుకుంటే బాగుండదు. అలా పార్కులో కూర్చుందాం రండి’’

‘‘...’’

‘‘మీకిష్టమైతేనే..వీడు మోసగాడు కాదు అన్న నమ్మకం ఉంటేనే రండి. సదుద్దేశంతోనూ, స్నేహభావంతోనూ అంటున్నాను. నాపై పూర్తి విశ్వాసం ఉంటే రండి.’’

అతని సరళ స్వభావానికి, అతని మాటల్లో మృదుత్వానికి లలిత కోపం తగ్గింది.

అసలు విషయమేమిటో అన్న ఆతృత కూడా కలిగింది.

‘‘పదండి’’

‘‘థాంక్స్! నా మీద నమ్మకం కలిగిందన్నమాట’’

ఇద్దరూ దగ్గరలో ఉన్న పార్కుకి వెళ్ళి కూర్చున్నారు.

కొన్ని క్షణాలు మౌనం.

‘‘ఇప్పుడు చెప్పండి మీరు విన్న విషయమేమిటో!’’

‘‘మీ అన్నయ్యగారు, మీకు పెళ్ళి చేయడం యిష్టం లేక వచ్చిన సంబంధాలన్నిటినీ తిరగ్గొడ్తున్నారట. మీరు పెళ్ళి చేసుకుని వెళ్ళిపోతే మీరు సంపాదిస్తున్న డబ్బు ఆయన చేతికి రాదని, ఏదో ఒక వంకతో సంబంధాల్ని వెళ్ళగొడ్తున్నారట. అదీ నేను విన్న విషయం.’’

‘‘నేను నమ్మను. గిట్టని వాళ్ళు వేసిన పుకారు. అన్నయ్య ఎందుకలా చేస్తాడు.’’

‘‘విన్నది చెప్పాను. నమ్మడం నమ్మకపోవడం మీ యిష్టం. నిజమో కాదో తేల్చుకోవలసింది మీరు. నాకు మాత్రం...’’

‘‘నిజమనిపిస్తూందా?’’

‘‘నా విషయంలో జరిగిన

దానిని బట్టి నిజమేననిపిస్తూంది.''

''మీ విషయమా?''

''అవును. మేము ఎక్కువ కట్నం ఆశించి మిమ్మల్ని నిరాకరించామని మీ అన్నయ్యగారు అబద్ధం చెప్పడాన్ని బట్టి, నేను విన్నది కేవలం గిట్టని వాళ్ళు అన్న మాటలు కాదు. కొంత నిజం ఉందనిపిస్తూంది. ఫ్రాంక్‌గా చెప్పాను. ఏమీ అనుకోకండి.''

లలిత ఆలోచనలో పడింది. ఇదివరలో తన గురించి తను విన్న కొన్ని కామెంట్స్ గుర్తువచ్చాయి.

'పాపం బంగారుబొమ్మలా ఉంటుంది'

'అంతేకాదు. ఎంతో అణుకువ గల పిల్ల. ఈ కాలం పిల్లల్లా కాదు'

'ఎవరైనా కళ్ళకద్దుకుని చేసుకుంటారు'

'ఆ అమ్మాయి అన్నా వదినలు ఆ అమ్మాయి పెళ్ళి జరగనివ్వరు'

'పెళ్ళి చేసి పంపేస్తే ఆ అమ్మాయి తెచ్చే జీతం డబ్బు వాళ్ళకి దక్కదుగా! అందుకే వచ్చిన అన్ని సంబంధాలకీ వంక పెట్టి చేయకుండా ఊరుకున్నారు'

'పాపం తల్లీ తండ్రీ ఉంటే ఇలా ఉండిపోయేదా?'

ఇలాంటి కామెంట్స్ తన చెవిదాకా చేరేవి. అప్పుడు అంతగా పట్టించుకోలేదు. ఇప్పుడు నిశితంగా ఆలోచిస్తే, మనోహర్ విన్నది నిజమేనని తనకే అనిపిస్తూంది. నిజమే! అమ్మా, నాన్నా ఉంటే తనని ఇలా వదిలేసేవారా!

ఈ ఆలోచనతో లలితకి కన్నీళ్ళు వచ్చాయి.

అది చూసి మనోహర్ కంగారుపడిపోయాడు.

''అయ్యయ్యో! బాధ పడకండి. మిమ్మల్ని రప్పించి బాధపెట్టాను. సారీ'' అన్నాడు.

''మీరు బాధపెట్టలేదు. నా పరిస్థితిని తలుచుకుని బాధపడుతున్నాను.''


''వద్దండి. బాధపడి ప్రయోజనం ఉండదు. కాకతాళీయంగా ఇలా మనం కలుసుకోబట్టి మీకు అసలు నిజం తెలియచేసే అవకాశం కలిగింది.''

''అవును. లేకపోతే అన్నయ్య నన్ను ఉద్ధరిస్తాడనే భ్రమలో ఉండేదాన్ని. నా గురించి నేను ఆలోచించుకునే అవసరం, సమయం వచ్చాయి.''

''కొన్ని కుటుంబాల్లో సంప్రదాయపరంగా వచ్చిన చాదస్తాలతోనూ, అహంకారంతోనూ, ఆడపిల్లలకి వాళ్ళ జీవితాన్ని గురించి ఆలోచించుకునే అవకాశమివ్వరు పెద్దవాళ్ళు. అంతా పెద్దవాళ్ళే చూసుకుంటారులే అన్న నమ్మకంతో ఉంటారు చాలామంది ఆడపిల్లలు. అదే కొందరి పాలిట శాపమవుతుంది''

''....''

''ఏ వ్యక్తికైనా స్వంత అభిప్రాయాలుండడం ముఖ్యం. కాలం ముందుకు దూసుకుపోతున్నా, కాలానుగుణంగా మన జీవన వేగాన్ని పెంచుకోలేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుంటున్నాం. కాలంతోపాటు మన పద్ధతులూ మార్చుకోవాలి''




## కొత్త ఇమేజ్

**కొన్ని చిత్రాల్లో నటించి కొత్త ఇమేజ్‌ని సొంతం చేసుకుంటుంటారు కొంతమంది తారలు. ఇప్పుడు ఈషా డియోల్ సంగతి తీసుకుంటే ధూమ్ చిత్రానికి ముందు సాదాసీదాగా ఉన్న ఆమె ఇమేజ్ ఆ చిత్రం విడుదల తర్వాత హఠాత్తుగా పెరిగిపోయింది. ఈ చిత్రంలో డేర్ అండ్ డ్యాషింగ్, సెక్సీగా నటించిన ఈషా మొన్నామధ్య ఓ ఫంక్షన్‌లో సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలిచిందిట. ఇప్పుడీ భామతో కలిసి సినిమాలు తీయడానికి అగ్రస్థాయి నిర్మాత, దర్శకులు ముందుకొస్తున్నారట. ఈషా మజాకా!**

'నిజమే' అనిపించింది లలితకి. తన విషయమే తీసుకుంటే, జీవితంలో ఎంత వెనకబడిపోయానా అనిపిస్తూంది. చదువు, సంస్కారం, అందం, సంపాదన అన్నీ ఉండి, స్వంత ఆలోచనలు లేకపోవడం వల్లే తనకీ దుస్థితి. అంతా అన్నా వదినలే చూసుకుంటారన్న గుడ్డి నమ్మకంతో ఉంది ఇన్నాళ్ళూ. ఈనాడు మనోహర్ కలవబట్టి అసలు నిజం బయటపడింది. లేకపోతే తనకి సంబంధాలు చూస్తున్నామని మభ్యపెడుతూ..ఏదో సాకుతో కలిసి రావడం లేదని..నిరాశ నటిస్తూ తనని ఇంకెన్నాళ్ళు మోసం చేసేవారో అన్నా వదినలు.

''ఏమిటీ దీర్ఘాలోచన? మీ మనసుకి షాక్ కలిగించానా?''

''లేదు లేదు. నా మనసుకి ఆలోచించటం నేర్పారు''

''భలే వారే! ఇంక వెళ్దామా?''

ఇద్దరూ లేచి పార్కు గేటు బయటకు వచ్చారు.

''నాదో రిక్వెస్ట్'' మనోహర్ అన్నాడు.

''చెప్పండి''

''మా ఇల్లు యిక్కడకు దగ్గరే. రండి. ఒక్క పది నిముషాలు కూర్చుని వెళ్ళొచ్చు. ఎలాగూ ఇంతవరకూ వచ్చారు గదా!''

''....''

''ఏమిటీ ఆలోచించుకోవాలా?'' నవ్వుతూ అడిగాడు.

''అక్కర్లేదు పదండి'' తనూ నవ్వింది.

''అవునూ మీరిక్కడే ఉంటున్నారా?'' అడిగింది.

''అవును. విజయవాడ నుండి ట్రాన్స్‌ఫర్ చేయించుకుని వచ్చేశాను'' మనోహర్ ఇంటికి వచ్చాక లాక్ ఓపెన్ చేస్తుంటే అడిగింది లలిత.

''మీ అమ్మగారిక్కడ లేరా?''

''ఏం? ఉందనుకుని వచ్చారా? లేకపోతే వచ్చేవారు కాదా?'' అతను అడిగాడు.

''అహా! అలా అని కాదు. జస్ట్ తెలుసుకుందామని''

''రండి'' లోపలికి వస్తూ అన్నాడు.

''మీ మదర్ విజయవాడలోనే ఉన్నారా?''

**ఆంధ్రభూమి-ఆటా పోటీలో ఎంపికైన కథ**

లలిత ప్రశ్నకి అతని మొహంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

''మా మదర్ ఆరు నెలల క్రితమే హార్ట్ ఎటాక్‌తో చనిపోయింది'' చెప్పాడు.

''అయ్యో! అలాగా? మరి మీ మిసెస్..''

''నేను పెళ్ళి చేసుకుంటే గదా మిసెస్ ఉండడానికి''

''మీకు పెళ్ళి అయిందని తెలిసిందే!''

''అదీ మీ అన్నయ్యగారు ప్లే చేసిన ట్రిక్ అయి ఉంటుంది. సారీ! అనగూడని మనసులో మాట అనేశాను. అది నా అభిప్రాయం సుమండీ!''

లలితకి అర్థమైపోయింది. అతనికి పెళ్ళి అయిపోయిందని అన్నయ్య చెప్పడం అబద్ధమని. ఎంత నాటకం! ఎంత వంచన! ఇప్పటికైనా తను కళ్ళు తెరుచుకునే సువర్ణావకాశం వచ్చింది. లేకపోతే ఇలా వంచించబడుతూ, జీవితాంతం సంపాదించే యంత్రంలా అన్న, వదిన, వాళ్ళ పిల్లలకి చాకిరీ చేస్తూ, తన సంపాదనంతా వాళ్ళకి ధారపోస్తూ, ఇప్పటిలాగే ఎప్పటికీ ఆర్థిక స్వాతంత్ర్యం లేకుండా తనదంటూ జీవితం లేక మోడులా బ్రతుకునీడ్చాల్సి వచ్చేది.

''ఏమిటీ మీ అన్నయ్యగారిని అన్నానని హర్ట్ అయ్యారా?''

లలిత తల అడ్డంగా ఊపింది.

''మిమ్మల్ని ఆనాడు పెళ్ళిచూపుల్లో చూశాక నాకూ, అమ్మకూ బాగా నచ్చారు. అమ్మ చాలా ముచ్చటపడింది. మీ అణకువ, వినయం, విధేయత చూసి ఎంతో పొగిడింది. అంతే కాదు మీ సంబంధం కుదురుతుందని మేమిద్దరం నమ్మకం, ఆశ పెట్టుకున్నాం. ప్చ్ అలా అయింది. ఇద్దరం చాలా షాక్‌కి గురి అయ్యాం. నాకింకే అమ్మాయినీ చూడాలనిపించలేదు. నేను కొంత షాక్ నుండి తేరుకున్నాక మళ్ళీ నా పెళ్ళి ప్రయత్నాలు చెయ్యాలని అమ్మ ఆశపడింది. ఈలోగానే తనకి మరణం ముంచుకొచ్చింది. ఒంటరిగా మిగిలిపోయాను. ఇంక విజయవాడలో ఉండాలనిపించక ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయించుకుని వచ్చేశాను. నాన్నగారు నా చిన్నతనంలోనే చనిపోయారు. తల్లీ తండ్రీ తనే అయి నన్ను క్రమశిక్షణతో పెంచింది. అటువంటి అమ్మ ఆశ తీరకుండానే వెళ్ళిపోయింది నన్ను ఏకాకిని చేసి.''

అతని గొంతులో ఎంతో ఆవేదన. అతని దీన పరిస్థితికి లలితకి కన్నీళ్ళు వచ్చాయి.

అది చూసి మనోహర్ మూడ్ మార్చుకుని నవ్వేస్తూ ''వద్దండి. ఎదుటివాళ్ళ కష్టాలకి, బాధలకి కన్నీళ్ళు ఖర్చు చేయకండి'' అన్నాడు.

లలిత కనులు తుడుచుకుని అంది. ''మన కష్టాలకి వచ్చే కన్నీళ్ళకన్న, ఎదుటివాళ్ళ కష్టాలకి హృదయం స్పందించి వచ్చిన కన్నీళ్ళకే విలువ ఎక్కువ''

''యస్! కరెక్ట్! ఆణిముత్యంలాంటి మాట అన్నారు''

అతను లోపలికి వెళ్ళి పది నిముషాల్లో టీ, బిస్కెట్స్ ట్రేతో వచ్చాడు.

''తీసుకోండి''

''వద్దండి'' మొహమాటపడింది.

''ఫరవాలేదు. ఇక్కడికి వచ్చాక ఫస్ట్ గెస్ట్ మీరు నాకు. కాదనకండి.''

''స్వయంపాకమా?''

''అవును. బయట తిండి తిని హెల్త్ ప్రాబ్లమ్ తెచ్చుకోవడం ఎందుకని వంట అలవాటు చేసుకున్నాను.''

''గుడ్ హేబిట్'' మెచ్చుకుంది.

''ఈసారి మనం కలుసుకుంటే మీకు లంచ్ ఎరేంజ్ చేస్తాను. నా పాక ప్రావీణ్యం చూద్దురు గాని'' నవ్వుతూ అన్నాడు.

ఎంత మంచి మనిషి! అనిపించింది లలితకి.

''లలితా! మనం అనుకోని విధంగా ఇలా కలుసుకోబట్టి నిజం తెలిసింది గాని లేకపోతే మన మనసుల్లో అపార్థాలు శాశ్వతంగా అలాగే ఉండిపోయేవి కదూ!''

''అవును. నిజమే!''

''నేను గుర్తు వచ్చినప్పుడల్లా కట్నానికి ఆశపడే కక్కుర్తి వెధవ! అని తిట్టుకునేవారు'' పకపకా నవ్వుతూ చెప్పాడు.

''భలే వారే! మరి మీరేమనుకునేవారో నా గురించి?'' తనూ నవ్వేస్తూ అడిగింది.

''ఏమో!'' భుజాలెగరేశాడు మనోహర్.

''నేను చెప్పనా? రంభ ఊర్వశి తల దన్నే రమణీలలామని అనుకుంది కాబోలు! నేను నచ్చలేదంది. బోడి అందం ఆవిడా! అనుకునేవారు''

లలిత మాటలకి మనోహర్‌కి నవ్వు ఆగని ప్రవాహంలా వచ్చింది. చప్పట్లు కొడుతూ పకపకా నవ్వుతున్న అతన్ని చూసి లలితకి ఎప్పటికీ ఇలా కలిసి నవ్వుతూ బ్రతికే భాగ్యం ఉంటే...అనిపించింది.

మనోహర్ నవ్వీ..నవ్వీ ''అబ్బ! ఎంత నవ్వించారండి. ఏమో అనుకున్నాను సుమా! చతురులే'' అన్నాడు.

అప్పుడు గుర్తు వచ్చింది లలితకి. తనేమిటి చిరకాల పరిచితుడైనట్టు మనోహర్‌తో అంత చనువుగా మాట్లాడేస్తూంది అనుకుంది.

అవును మరి. అతని మృదు మధుర భాషణ. అతిథి సత్కారం తనని అలా మాట్లాడేటట్టు చేశాయేమో!


''ఇంక వెళ్తానండి. చాలా థాంక్స్!''

''ఎందుకో''

''మీలాంటి ఉత్తమ వ్యక్తిని కలుసు

## కాంబినేషన్

**కొంతమంది తారలు కొంతమంది నటులతో కలిసి నటించడానికి ఎంతో ప్రాధాన్యతనిస్తారు. రాణీ ముఖర్జీ ఎంతోమంది సీనియర్ నటులతో కలిసి నటించినా ఈతరం నటుడు అభిషేక్‌బచ్చన్‌తో నటించడానికి సుముఖత వ్యక్తం చేస్తోంది. 'బిగ్‌బితో కలిసి పనిచేశాను. ఆయనకున్న అంకితభావం, క్రమశిక్షణ నాకు ఎంతగానో నచ్చాయి. ఆయన తనయుడు కూడా ఇప్పుడలాగే కన్పిస్తున్నాడు' అని కితాబులిస్తోంది. అభీ నీవేమంటావ్?**



కున్నందుకు. మీ సంభాషణ నన్ను, నా మనసుని ప్రభావితం చేసినందుకు''

''మైగాడ్! చాలా పెద్ద మాటలు వాడేస్తున్నారు. పదండి. నేనూ వచ్చి మిమ్మల్ని ఆటో ఎక్కిస్తాను''

లలిత వద్దని వారిస్తున్నా వెళ్ళి ఆటోని పిలిచి ఎక్కించాడు.

మళ్ళీ లలిత మనసునిండా ఆలోచనలు ముసురుకున్నాయి. అన్న నిజ స్వరూపం బయటపడింది. అన్నావదినల జిత్తులు తెలిసివచ్చాయి.

'నా అన్నయ్య దేవుడిలాంటి వాడు' అని ఇన్నాళ్ళూ తను భ్రమించిన తన అమాయకత్వం గుర్తించింది.

'ఇంకా నయం కాదూ. ఇప్పుడైనా జాగ్రత్త పడు' అంతరాత్మ హెచ్చరించింది.

లలిత ఇంటికి వచ్చేసరికి మోహన్‌రావు ముందు హాల్లోనే పేపరు చదువుకుంటున్నాడు. మామూలుగా అయితే ''ఎంతసేపయిందన్నయ్యా ఆఫీసునుండి వచ్చి?'' అని పలకరించేది. అలా కాకుండా తల దించుకుని వెళ్ళబోయింది.

''ఏమ్మా లేటయిందా? బస్సు అందలేదా? ఆటోలో వచ్చావ్?'' అని అడిగాడు మోహన్‌రావు.

''ఊఁ!'' అంది ముభావంగా.

''అలా ఉన్నావేం? ఒంట్లో బాగుండలేదా?''

'ఆప్యాయతకేం తక్కువ లేదు' నిరసనగా అనుకుంది.

''తలనొప్పి!'' ఆ నాలుగక్షరాల సమాధానం చెప్పడానికి కూడా మనస్కరించలేదు లలితకి. అంత ఏహ్యాభావం ఏర్పడింది అన్నగారిమీద.

''అయ్యో! అలాగా! మీ వదిన పిల్లల్ని తీసుకుని సినిమాకి వెళ్ళింది. వంట నిన్ను చేయమంది. నువ్వేమో తలనొప్పి అంటున్నావ్!'' నొచ్చుకున్నాడు.

''పరవాలేదులే. కొంచెంసేపాగి చేస్తానులే'' అనేసి లోపలికి వెళ్ళింది.

'ఈవిడగారికి వారానికి నాలుగు సినిమాలు కావాలి' కసిగా అనుకుంది వదినని గురించి.

నా సంపాదన కూడా గుంజుకోబట్టే గదా ఈ విలాసాలూ ఆడంబరాలూ! అన్నయ్య ఒక్కడి సంపాదన వల్ల తీరేవా ఈవిడగారి సరదాలు.

పైగా తాహతుకి మించిన గొంతెమ్మ కోరికలు కూడాను. అలిసిపోయి వచ్చింది కదా అని ఒక్క రోజైనా, తను ఇంటి దగ్గరున్నప్పుడైనా ఒక కప్పు టీ చేసి ఇవ్వలేదు. నాకే అమ్మ ఉంటేనా. ఆఫీసునుండి వచ్చేసరికి ఆదరంగా పలకరించి, తనకి కావలసినవి సమకూర్చేది. తల్లిని తలుచుకోగానే లలితకి దుఃఖం ముంచుకొచ్చింది. డ్రెస్ అయినా మార్చుకోకుండా మంచం మీద వాలిపోయింది.

అరగంట ఆగకుండా వచ్చిన దుఃఖం తన మనసు భారాన్ని కొంత తగ్గించింది.

లేచి వెళ్ళి ఒక గ్లాస్ మంచి నీళ్ళు తాగి వంట మొదలుపెట్టింది.

భోజనాల దగ్గర కూడా అన్న, వదిన పిల్లలతో కూడా రోజూలాగా సరదాగా స్పెండ్ చేయలేకపోయింది. భోజనం కూడా సరిగా చేయలేకపోయింది.

''అదేమిటమ్మా! సరిగా తినడం లేదు?'' అని అన్నగారు ప్రేమ ఒలకబోస్తే, ''కడుపునిండా తినమ్మా! ఆనక వదిన సరిగా తిండి పెట్టలేదని అందరూ నన్ను ఆడిపోసుకుంటారు'' అని వదినగారు సాగదీసుకుంది.

''బాగానే తిన్నానులే వదినా! అయినా ఒక్క రోజు సరిగా భోజనం చేయనంత మాత్రాన నీకు నింద రాదులే!'' అంది లలిత.

రెండు, మూడు రోజులు గడిచినా లలిత మామూలు మనిషి అవలేకపోయింది. ఇంట్లో అందరితోనూ కలవలేకపోయింది. తన గదిలోనే ఉండిపోయి ఆలోచనలతో సతమతమైపోతూంది.

తను పుట్టి పెరిగి, ఆడి, పాడి, మసలిన ఇల్లు ఇప్పుడు పరాయి ఇల్లుగా అనిపిస్తూంది. స్వేచ్ఛగా మసలలేకపోతూంది. తనకెవ్వరూ లేరు. ఒంటరిదాన్ని అన్న ఫీలింగ్ కలుగుతూంది.

ఆరోజు ఆఫీసు నుండి మోహన్‌రావు ముందుగానే వచ్చి ఉన్నాడు. లలిత ఆఫీసు నుండి రాగానే ''మీ వదిన ఈవేళ కూడా సినిమాకి వెళ్ళిందమ్మా!'' అన్నాడు.

అంటే వంట చేయమనేగా అర్థం అనుకుంది.

''మామూలేగా!'' నిరసనగా, నిర్లక్ష్యంగా, కొంచెం కోపంగా కూడా అనేసి చకచకా లోపలికి వెళ్ళిపోయింది. మోహన్‌రావుకి చెల్లెలి ధోరణి ఆశ్చర్యాన్ని కలిగించింది.

'ఈమధ్య చెల్లెలిలో మార్పు కనిపిస్తూంది. ఇదివరకటిలా చనువుగా ఉండడం లేదు. ఎందుకో!' అనుకున్నాడు.


మద్యపానము - ధూమ పానము
గుట్కా - జర్దా - మాదక ద్రవ్యాలు (డ్రగ్స్)
మానుటకు సంప్రదించండి
ఆల్కహాలు, సిగరెట్లు, గుట్కా, జర్ద, మాదక ద్రవ్యాలులాంటి వ్యసనాలు మానుటకు ప్రత్యేక చికిత్స
డా॥ వై. జయరామిరెడ్డి B.H.M.S (M.D.H)
DE-ADDICTION CLINIC & RESEARCH CENTRE
1-1-180/13/A, Besides Syndicate Bank,
Opp: Sudershan 35 MM, R.T.C X Road, Hyderabad-20
Ph.No. 040-55750157, 27666191, 9440291910, 9885234383


లలిత పని ముగించుకుని స్నానం చేసి తన గదిలోకి వెళ్ళిపోయింది. మోహన్‌రావు చెల్లెలి దగ్గరకు వచ్చాడు.

''లలితా! నువ్వు రెండు, మూడు రోజుల నుండి మామూలుగా ఉండడం లేదు. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ ఉండిపోతున్నావేమిటి?'' అడిగాడు.

''అవునన్నయ్యా! నా గురించి, నా జీవితం గురించి ఆలోచించుకోవాల్సిన సమయం, అవసరం వచ్చాయి'' ఎదురూ, బెదురూ లేకుండా మనసులోని మాట చెప్పేసింది. మోహన్‌రావు తెల్లబోయాడు చెల్లెలి మాటలకి.

''నీ మాటలు విచిత్రంగా ఉన్నాయమ్మా ఈవేళ'' అన్నాడు.

''సరేగాని అన్నయ్యా! ఒక్క మాట అడుగుతాను. చెప్తావా?''

''అడుగు''

''రెండు సంవత్సరాల క్రితం విజయవాడ సంబంధం వచ్చింది గుర్తుందా?''

''ఆ! గుర్తుంది. ఇప్పుడా సంగతెందుకు?''

''వాళ్ళు కట్నం ఎక్కువ ఆశించారని అతనికి పెళ్ళి అయిపోయిందని చెప్పావు గుర్తుందా?''

''అవును గుర్తుంది.''

''అప్పుడు నువ్వు చెప్పిన మాట నిజమా? అబద్ధమా?'' సూటిగా చెల్లెలు ప్రశ్నించేసరికి మోహన్‌రావు ఖంగుతిన్నాడు. నోట మాట రాలేదు.

''చెప్పన్నయ్యా! నిన్నింకే ప్రశ్నలూ వేయను. కారణాలూ అడగను. ఈ ప్రశ్నకి మాత్రం సమాధానం చెప్పు''

మోహన్‌రావుకి అర్థమైపోయింది. ఎలా తెలిసిందోగాని లలితకి, రెండు సంవత్సరాల క్రితం తను చేసిన మోసం తెలిసిపోయింది.

ఇప్పుడు నిజమేనని ఇంకో అబద్ధం చెప్తే ఇంకా మోసం చేసినట్టు అవుతుందనుకుని-''నిజం కాదమ్మా?''

''చాలన్నయ్యా! ఇంకేం చెప్పక్కర్లేదు. నాకు అతను నచ్చలేదని కూడా వాళ్ళకి చెప్పించావు''

మోహన్‌రావు తలదించుకున్నాడు.

లలిత మనసు కరిగిపోయింది. అన్న అలా తలదించుకుని అపరాధిలా తన ముందు నిలబడడం చూడలేకపోయింది.

స్త్రీ సహజమైన జాలి లలిత మనసుని ఆవరించింది. ఇన్నాళ్ళూ తనకి అండగా నిలిచిన అన్నయ్య గదా అనిపించింది.

''వద్దన్నయ్యా! బాధపడకు. నువ్వు బాధపడితే నేను మాత్రం చూడగలనా? ఇన్నాళ్ళూ 'నా అన్నయ్య దేవుడు. నా

గురించి అంతా తనే చూసుకుంటాడు' అనుకుని నా గురించి నా ఫ్యూచర్‌ని గురించి నేను ఆలోచించుకోకపోవడం కూడా నా తప్పే గదా!''

చెల్లెలు మామూలుగా అన్నా, మోహన్‌రావుకి ఆ మాటలు శూలాల్లా మనసుకి తగిలాయి.

ఇంతలో భార్యాపిల్లలు రావడంతో ఆ టాపిక్ ముగిసింది.

ఆ రాత్రి మోహన్‌రావు భార్యతో ''లలితకి పెళ్ళి చేసేయాలనుకుంటున్నా''నని చెప్పాడు.

ఆ మాటకి బాంబు ప్రేలినట్టు అదిరి పడింది కమల.

''ఇంత సడెన్‌గా మీకీ బుద్ధి పుట్టిందే? ఇప్పుడు పెళ్ళంటే మాటలా? డబ్బు కావద్దూ'' అంది.

''ఎందుక్కావద్దూ! కావాలి''

''మరెక్కడుంది అంత డబ్బు''

''లేకపోతే ఇంట్లో ఉన్నదంతా ఊడ్చి పెట్టి చెయ్యాలి''

''అంటే మీ ఉద్దేశ్యం?''

''ఇంకా అర్థం కాలేదా? ఇంట్లో బంగారం, వెండి వగైరా కాష్‌గా మార్చేస్తాను.''

''నేను చచ్చినా ఒప్పుకోను''

''ఎందుకు ఒప్పుకోవు. నా ఒక్కడి సంపాదనతోనే వచ్చాయా అవన్నీ? లలిత సంపాదనంతా దిగమింగాం కదా!''

''ఎన్నైనా చెప్పండి. నా నగలూ అవి అమ్మడానికి నేను ఒప్పుకోను''

''నువ్వు ఒప్పుకునేదేమిటి? వాళ్ళతో, వీళ్ళతో పోటీపడి దుబారా చేయించి చేతిలో అవసరానికి సరిపడే డబ్బు లేకుండా చేశావ్. అసలు నాది బుద్ధి తక్కువ.

నీ వెధవ సలహాలు విని వచ్చిన మంచి సంబంధాల్ని తిరగ్గొట్టాను.''

''సలహాలిచ్చినప్పుడేమో 'అవునేవ్! నిజమేనేవ్' అని నా సలహాలు పాటించి, ఇప్పుడు వెధవ సలహాలిచ్చావని నన్నంటారేం?''

''చెప్పానుగదా! నా బుద్ధి తక్కువయిందని''

''మీ చెల్లెలు, మీరు నేను వచ్చేటప్పటికి మొహాలు వేళ్ళాడేసుకుంటే ఏమోలే అనుకున్నాను. ఇప్పుడర్థమవుతూంది. నేను లేకుండా చూసి ఏమేం చాడీలు చెప్పిందో మీ ముద్దుల చెల్లెలు నా మీద.''

''అనవసరంగా దాన్ని అనుమానించకు''

''మీ అమ్మగారు నాన్నగారు చచ్చి ఈవిడగారిని నా నెత్తిమీద పెట్టారు. గుదిబండను మెడకు తగిలించుకున్నట్లుంది.''

''నోర్ముయ్!'' అరిచాడు మోహన్‌రావు.

ప్రక్క గదిలోంచి అంతా వింటూనే ఉంది లలిత. మనసు భారమయింది.

తను వీళ్ళకి గుదిబండా?

అంత భారమైపోయానా?

తను సంపాదించినదంతా అనుభవించి, తనకి ఖర్చుపెట్టాలంటే గుదిబండనయ్యానా. ఇంత అన్యాయమా?

'నన్ను వీళ్ళకి భారంగా వదిలి మీరెందుకు వెళ్ళిపోయారమ్మా! నాన్నా' అనుకుని వెక్కి వెక్కి ఏడ్చింది.

'పిచ్చిదానా! ఎందుకలా కుమిలిపోతావ్! నీ మనసుని హరించిన మనోహర్ నీకుండగా నీకెందుకీ బాధ! నీ గురించి ఆలోచించుకోవలసిన సమయం వచ్చిందన్నావుగా! ఆలోచించుకో!' ఆత్మప్రబోధం.

లలిత కనులు తుడుచుకుంది. అవును. ఆలోచించుకోవాలి. నిర్ణయించుకోవాలి.

తనని చూశాక ఇంకే అమ్మాయినీ చూడడం యిష్టం లేదని మనోహరే అన్నారు. అంటే అతని మనసులో తనే ఉన్నట్టుగదా! ఆ ఒక్క మాట చాలు తన జీవిత బాటను తను ఎన్నుకోడానికి. తనే స్వయంగా నిర్ణయించుకుని, తన జీవితాన్ని తనే చక్కదిద్దుకోవాలి. దృఢంగా నిశ్చయించుకుంది లలిత.

మనోహర్ రూపం కళ్ళల్లో మెదిలింది. ఆనాడు తను అన్న మాటకి చప్పట్లు కొడుతూ పకపకా నవ్వుతున్న అతని మనోహరమైన రూపం కనులముందు సాక్షాత్కరించింది.

ఎంత సహృదయుడు! ఎంత సంస్కారవంతుడు. అవకాశం వచ్చినా కూడా మేరేజ్ ప్రపోజల్ తన దగ్గర తేలేదు. ఒక్క మాట కూడా పరిమితి మించి మాట్లాడలేదు. మర్యాద చేసి సగౌరవంగా పంపాడు.

ఆడపిల్లని గదా అని సిగ్గుపడి సంకోచిస్తూ కూర్చోగూడదింక. తనే చొరవ చేసి ముందడుగు వెయ్యాలి.

ఒక విధంగా ఇది స్వయంవరం. తన స్వయంవరం తనే ప్రకటించుకోవాలి. దృఢంగా నిర్ణయించుకుని గుండెని తేలిక పర్చుకుంది లలిత.

★ ★ ★

టాక్సీలో నుండి దిగుతున్న లలిత, మనోహర్ లని మెడలో పూలదండలతో చూసిన మోహన్‌రావు షాక్ తిన్నాడు.

లోపలికి వచ్చాక చెల్లెలితో అన్నాడు. ''ఈ విధంగా నాకు గుణపాఠం చెప్పావన్నమాట.''

''గుణపాఠం చెప్పడం కాదన్నయ్యా! నీ గుండె బరువుని దించడం. ముందు మమ్మల్ని దీవించు'' లలిత, మనోహర్ వంగి జంటగా అతని పాదాలకి నమస్కరించారు.

''అన్నయ్యా! క్షమించు. తెగువ చూపాను. ఆ రాత్రి నీకూ వదినకి జరిగిన ఘర్షణ విన్నాను. మీకు భారం కాకూడదనుకుని సాహసించి, నేనంటే యిష్టపడ్తున్న మనోహర్‌కి నా నిర్ణయం తెలియచేశాను.

నాకూ అతనంటే ఇష్టమని నీకూ తెలుసు. ఒక విధంగా స్వయంవరమనుకో.

ఆడంబరంగా ఖర్చుపెట్టి భాజా భజంత్రీలతోనూ బంధుమిత్రులలోనూ అట్టహాసంగా చేస్తేనే పెళ్ళి కాదు. మనసులు కలిసి తోడూ నీడగా బ్రతకాలనుకున్నాం.

మా మనస్సాక్షే మాకు అగ్నిసాక్షి. గుడిలో దేవుడే మా పెళ్ళికి సాక్షి.

ఏ ఆడపిల్లా చేయని సాహసం చేశానేమో! నన్ను క్షమించన్నయ్యా''

''లేదమ్మా..సాహసం చేశావేమోగాని తప్పు చేయలేదు. తప్పునాది. మీ ఇద్దరి పట్ల అపరాధం చేశాను. మీరిద్దరూ నన్ను క్షమించాలి''

''బావగారూ! అంత మాట అనకండి. గతం వద్దు. పెద్దవారు.

మీరు మా ఇద్దరినీ మనసారా దీవించాలి'' మనోహర్ అన్నాడు.

''ఇంతకీ మీరు...''

''ఎలా కలుసుకున్నామనేగా! తర్వాత అంతా వివరంగా చెప్తానన్నయ్యా! వదినా! నువ్వు అన్నయ్య ప్రక్కన నిలబడు.

మరోసారి జంటగా, మా జంటను ఆశీర్వదించండి.''

''వస్తా! ఒక్క నిమిషం'' అంటూ కమల పూజ గదిలోకి వెళ్ళి అక్షింతలు తెచ్చి భర్త చేతికి కొన్ని యిచ్చింది. ఇద్దరూ మనస్ఫూర్తిగా దీవించారు నిండు మనసులతో.

☆

